


# సుఖాంతం

**ఎ.వి.రెడ్డి శాస్త్రి**

మ్రూడోల కాడ్నుండి జిడ జిడవని సినుకు- వుండుండో జెల్లు- పేణాలు కొరికేస్తంది వోన.

కార్తీకం వెలిపోయి,మారిగిసిరం పొరొచ్చింది గదా-మరి సలికూడా పొరొచ్చింది. వుండుండొక్కపాలి జివ్వున కొట్టి పారెస్తంది సలి.సంపనానికి వోన సాలనట్టు దీని జివ్వడ- ఈ సలికేటి సావొచ్చిందో గాని- దబ్బనంతా పొడిసీసీనట్టు సాలొస్తంది.

పాపిగాడిగ్గాని, ఆడి పెల్లానిగ్గాని ఈ మ్రూడోల కాడ్నుండి పట్టెడు గింజలేనా పుట్టవేదెక్కడా. పొన్రెగా ఎండగావొస్తే- ఎవులిల్లకాడేనా బోయినాలేళప్పు దరిపి గోలెడితే- బుక్కడు గెంజినీళ్లు పొయ్యకపోర్రు. వోనిలా తినేస్తంది గదా- ఎవుడింటికెల్లి గెంజినీళ్లడగడం- ఎవడు పోస్తాడు! పెతివోళ్ళా సలికీ, ఒనకీ జెడిస్పోయి గావాల తలుపులు గడీలెట్టేసి తొంగున్నారిళ్లల. మరెలా సావడం, ఎండల బడిపోడం? పాపిగాడి పెల్లానికి సర్నేదు. అంట దుక్కముక్కనాగో, పిక్కనాగో వుంటాదని కాదు- ముష్టి నాకొడుకులు, ఇయ్యాలో రేపో సచ్చి సబ్జలోనే వుంటారుగాని- దుక్కపోతుల్నాగ బలిసుంటా రేటి! ఒటేలు పొప్పరయిటర్లు, సారాకొట్టు సావుకోర్లు, కిరాని కొట్టు కోవిటోళ్లు, పోలిసబిన్సి పెట్టర్లు- మరాల్లకి బోల్డు సంపాదన, నిత్తెర్రూ పూరాగ తిండీ వుంటాయి. గవక ఆళ్లు జబరుగుంటారుగాని ముష్టోల్లకేటి? ఇదిగీ పూట వాస్తిని తీర్తాను- పలానక్కడ నాకు తిండి దొరుకుద్ది- అల్లా కలిగిన మారాజు నాకీపూట గెంజిపోస్తాదు- అనే ముష్టి నంజికొడుకేనా గుండిమీసెయ్యేసి నిబ్బరంగ సెప్పకో గల్డేటి?

మరందల పాపిగాడ్నాటి సచ్చుముండాకొడుక్కియిలాటప్పుడు మరీ కష్టిప్. ఏలంటే ఆడికి దగ్గు జబ్బు కదా! జబ్బులు ముష్టోళ్లక్కాకపోతే మారాజుల్కొస్తాయేటి! ఒక్కోపాలి మారాజుల్కి జబ్బు,జొరం వొచ్చినా- సూడ్నానికి అనుపత్తుర్లున్నాయి- పెద్ద పెద్ద డాట్టర్లు న్నారు-సిలక పిట్టల్లాంటి నర్సుగుంటలుంటారు-మరాల్లకి కష్టిప్ తెలుస్తాదంటావేటి! కష్టిమల్లా బీదా బిక్కకే. ఈల్ల కొంటకొస్తే సూసే దాతెవుడు!

అయితింతకి పాపిగాడికి దగ్గుకదా- ఆడు పుల్లలారిపోయిన సీపురుకట్టనాగ సన్నంగ సచ్చిపోనానికి తయారై కూకున్నాడు. ఆడి కాల్లూ, సేతులూ సూత్తప్పటి కెలాటోడికేనా బయం పుట్టుకొస్తాది. అయితాడలాగే బతుక్కొస్తన్నాడు. ఓ పక్కలెల్లి దగ్గి దగ్గి సస్తూనే, మరో పక్కలెల్లి గుమ్మాలంటొల్లదుక్కుంటాడు.నడ్నేక యెక్కడి కక్కడే సతికిలబడిపోతుంటాడు. డబ్బున్న మారాజులూ, యిళ్లూ వోకిళ్లున్న ఆవందులూ ఆడ్ని కుక్కన్తరిమీసినట్టు తరిమేస్తుంటారు. ఆడి దుక్కుసూసే తప్పటికి ఎవులికేనా మరలాటి బుద్దే పుడతాది- కుక్కలూ పందు లూ ఎనాగో- ముష్టోళ్లు కూడా అనాగే కదా!

మరి కుక్కలికీ, ముష్టోల్లకీ, పందులకీ తేడా లేదని తెల్డేటి మనుసులికి. రాతిర్తొమ్మిదేసినాక- గౌరీ సెంకరు వుటేలు కాడి కెవులొచ్చినా తెలిసిపోద్ది సంగతి. వుటేలుకి కసింత వోరసేసి సిమెంటు గొట్టాం యెట్టినారు గదా పంచాతోళ్లు ఎంగిలాకులేసొక్కనానికి. దాని సుట్టూ కుక్కలూ, పందలూ, ముష్టోళ్లా కాసుక్కూకోరా! ఎంగిలాకులందల పడీతప్పటికి ఎలాటి జట్టీల్నెగుస్తాయోరికా? సూడాల, సూసినోళ్లకే తెలుస్తాది.

మరి వోనా, సలీ- యీటితో అదుగెయ్యనేకపోనాడు పాపిగాడు. అసలే దగ్గు. అందల మ్రూడోల బట్టి పట్టెడు మెతుకులు గాని, బుక్కెడు గెంజిగాని ఆడి నోటికాడికి రానేదు. దెబ్బకి మనిసి దివాలయిపోన్డు. పెల్లాంమీద కారాల్మిరియాల్నూర్తన్నాడు- "నంజా, నాకేటి ఒట్టుకు రాకంట, నివ్వే తినేస్తన్నావే నంజా"- అని. అయితే ఆ నంజకేటి దొరికి సచ్చింది! దాని పనీ పస్తే! అయితే నిన్నరాత్తిరి గావాల- వోనయినా సిమెంటు గొట్టంల దిగి

## మంత్రి గారొస్తున్నార్!

వేళ కాని వేళ
భానుదు భూమిని చుంబించాదు
మనుషుల మనసులు చూసి
వళ్ళు మండి గావాల్ను
నేలలు బీటలు వారాయి
జీవులు విలవిలలాడాయి
కాళ్ళ దగ్గర కొచ్చి ఓటడిగి గెల్చి
గద్దె ఎక్కి కులికి
మ్యాజిక్కులు చేస్తున్న
మంత్రిగారొస్తున్నారు వాగ్దానాలివ్వాలని
ప్రజల్ని పరామర్శించి ఓదార్పు లివ్వాలని

గజ్జికుక్కలా ఉన్న కాలేజీ గ్రౌండు
కంకరరాళ్ళ సిమ్మెంటు చీర గట్టి
సింగారా లొలకబోస్తూంది
మంత్రిగారి హెలికాప్టరాగుతుందని
వాన వస్తున్నట్లు పంటలు పండినట్లు
గాదెలు నిండినట్లు గ్రామ ప్రజ
సంబరపడి పోతూంది

బంగ్లా చుట్టూ గుడారాలు లేచాయి
రంగు రంగుల కాగితాల తోరణాలు
ఎలక్ట్రిక్ దీపాల వెలుగులు
రాత్రి మంత్రిగారు విడిది చేస్తారటక్కడ
గ్రామం పావనమైనట్లు
తమ జన్మలు ధన్యమయినట్లు
తన్మయులై అతిని రాక కెదురుచూశారు జనం

రాత్రి ఏడు గంటల కందిన వార్త
మంత్రి రేపుదయం విజయం చేస్తారని
బస్తీ నుంచి వచ్చిన బడా బాబులు
బంగ్లాలో విందారగించి ఖుషీ చేసుకున్నారు
తెల్లబోయినట్లు ఊరు తెల్లవారింది
మంత్రిగారు వచ్చారు. డైలాగులు బాగున్నాయి.
హెలికాప్టర్ ఎక్కారు
గుడారాలు నవ్వాయి. దీపాలు ఆరాయి
కాగితాల తోరణాలు కిచ కిచ మన్నాయి

పేద రైతు లనుకున్నారు
ఎగిరే హెలికాప్టరు వైపు చూస్తూ
మంత్రిగారు మన ఎండిన పొలాలు చూస్తున్నారని
దండిగా సహాయ మందుతుందని

"ఏభై వేల రూపాయిలు తగలేశారట ఈ సంబడానికి
మా కాలేజీ కో గది కట్టేస్తే పోలా?" అందో అమ్మాయి
"రోడ్లు బాగు చేయిస్తే మా లాటోళ్ళం సంతోషిద్దుం"
అన్నాడు రిక్షావాలా నవ్వుతూ
"బస్తా బియ్యం వార్పించి మాలాటోళ్ళకో పూట
అన్నం పెడితే పుణ్యమొచ్చును" అన్నాడు బిచ్చగాడు
ఆ మంత్రిని గెలిపించినవారు
తప్పయిందని చేతులు నులుముకున్నారు కొందరు
గడ్డి గొడ్డు కన్నా నసికొస్తుందని కొడవలి చేత
బట్టి పొలాన్ని చూసిన చూకాలమ్మ
విరగబడి నవ్వింది - ఆ రోజు గుర్తొచ్చి
కాలచక్ర మిలా వుందని

**కావిలిపాటి విజయలక్ష్మి**

మాత్రప్పటికి- ఒక్క రవ్వ పచ్చడి సిసర్తో అంటాకు ముక్క దొరికింది. తొలాకుని కసిపిసి నలిసి, ఆ యెనక పచ్చడి నాలిక్కి రాసుకుంది- అంత దానికి దొరికిత్తింది. అలాటప్పుడ దీడి కేటి తెచ్చిపెట్టగల్డు- ఓ పక్కలెల్లి దాని కడుపే మలవల మాడిపోతంటే! అయితాడముండ, అందల ముష్టిముండ, ఏ నంజ పచ్చిద్దేవుడ్ని తిట్టగల్దు, తిడతే మాతరం ఏటేనొస్తాదేటి! డబ్బున్నోళ్లయితే కొబ్బరి కాయిలూ, అరటిపల్లూ, యింకా యేటేటో దేవుడికిస్తాగ్గనక- దేవుడు కూడా ఆల్లకే అన్నీ యిస్తాదు. ముష్టోల్లేటివ్వగ్గలు- మరందుకే దేవుడి క్కూడా ఆల్లంటే మంట- కడుపు కాలి సావండ్రా నా కొడకల్లారా అని సేపం యెట్టేసినాడు.

"నాకేటి దొరికిందిరా దగ్గు నంజికొడకా నీ కెట్ట నానికి" అని పాపిగాడ్ని ఆడి పెల్లాం గసిరింది. ఆడసలే ఎగ్రెత్తి పోయున్నాడేమో- బూతులుకి తగులుకున్నాడు. సీపీ గారీ పెంకరు హోటేల్లెల్లి పెద్దా సిన్నా పలారాలు సేసొస్తన్నారు- సెకాసంబాబు బేందీకొట్టులెల్లి బుడ్డీ లొట్టుకొని బాబులెల్తన్నారు- ఆల్లకి సికాకెయ్యదేటి యీడి బూతులింటుంటే. సూస్సూసి- ఓ పెద్ద కవీజబాబు సికాకేసి గావాల- వుటేలు పొప్పరయిటర్ని కేకలేసినాడు- "ఏటయ్యా మమ్మల్ని సరిగ తిన్నియ్యవేటి సీ వోటేల్ల" అని. ధాంతోటా అయ్యరుబాబు ఎగ్రెత్తిపోన్డు. ఓ బెంచీ కాడ కూకుని టీ తాగుతున్న కవిష్టీవులు కేటి సెప్పి నాడో తెల్దుగాని, ఆ బాబు నాటే ఒట్టుకొని పాపిగాడి మీదికీ, ఆడి పెల్లాం మీదికీ పారొచ్చినాడు- "ఏట్రా నంజికొడకా- యీ కొట్టు కాడ్నుండి పోతారా, సంపే మన్నారా" అని.

పాపిగాడి పెల్లాం "బాబ్బాబు- సోన- సచ్చిపోతన్నాం జవాను బాబూ- మూడ్రోళ్ల పొద్దయింది, ఒక్క కవళం దొరకనేదు-ఒల్లల్లా తడిసిపోయి సలికి సచ్చిపోతన్నాం- యీ బంగారం

డబ్బున్నోళ్ళయితే కొబ్బరికాయిలూ, అరటిపల్లూ, యింకా యేటేటో దేవుడికిస్తాగ్గనక- దేవుడు కూడా ఆల్లకే అన్నీ యిస్తాదు. ముష్టోల్లేటివ్వగ్గలు- మరందుకే దేవుడిక్కూడా ఆల్లంటే మంట- కడుపుకాలి సావండ్రా నా కొడకల్లారా అని సేపం యెట్టేసినాడు.

సావుకోరు బేక్కొట్టు కట్టేసినాడు గనక యీ అరుగుమీద కూకోనానికేనా కసింత జాగా దొరికింది. బాబ్బాబు- మమ్మల్నెంట పెట్టేకు బాబు! సచ్చిపోతావ్- ఆ జబ్బు నంజికొడుక్కి బుద్దినేక- పెద్దోలు మసిలే జాగా అని తెలక- నోటికొచ్చినట్టు పేలుతున్నాడు. యిగో నొక్క పాలి మమ్మల్ని రచ్చించుబాబూ" అని జవాను కాల్లట్టు కుంది. అయితే-కనికారాలుంటే పోలీసుద్దోగం సేసినట్టే! లాటీ సూపించి అల్నుక్కడ్నుండి తరిమేసినాడు.

బిక్కసచ్చిపోయిన పాపిగాడు -"ఎలిపోతాం బాబూ- సంపేస్తానంటూంటే ఎలిపోకుండుండి పోతామేటి! మీ దెబ్బల్తిని సచ్చిపోతానని విష్టూరం మీకేల బాబూ- నోల్ల తడిపచ్చినాడన్నమాట మాకే వుండ్నియ్యండి" అనేసి సోన్నో కెల్లిపోనాడు- కాల్లీడ్చుకుంటు. అయితాడికి సద్దానికి సత్తువున్నాదేటి? నాలుగడుగులేసి మర్నద్నేక దబుక్కున సతిగిలబడిపోన్డు. ఆడ్ని నెగదియ్యాలని సూసిందాడి పెల్లాం- గాని మరో మనిసిన్నెగదియ్యానికి- దాని కేటి సత్తువ్ మండిపోతంది? ఇంతల రయ్యుమని పెద్దజల్లు పారొచ్చినాది. "మెల్లిగ దేకురుకొని పారారా యీ తడిక్కిందకి" అని ఓ కేకెట్టేసి- ఆ యాడముండ- పువ్వులకొట్టోడు ఎండతగలకంట పందిర్లాగ కట్టిన తడిక్కిందికి పారిపోనాది. మొగుడొస్తన్నాడు గావాల అని సూస్తానే వుంది గాని -అడ్డానేదు. ఓ గంటగ్గానాల సన తగ్గినాక- ఏ అరుగుమీదకి సేరుకున్నాడో సూద్దామని యిది బయలెల్లింది. ఆడే యిరుగూ సేర్నేదు- రోడ్డు మద్దినే పడిపోయున్నాడు. ఇది కదిపి సూసింది- సచ్చి పోయున్నాడు.

మున్నాడు పంచాతోళ్లకి బోల్డు పనొగిలింది. ఈ సోనకి సచ్చిపోయిన రెండు గేదెపెయ్యల్ని, ఓ కుక్కని, యీ పాపిగాడ్ని ఒకేపాలి బండ్లేసి- దూరంగట్టకెల్లిపోయి జల్లేసినారు.